ChimataMusic.com
Patha Patala Parnasala

# నీ మనసు.. నా మనసు ఏకమై

చిత్రం: ఇదా లోకం! (1973)

పాడినవారు: రామకృష్ణ, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

నీ మనసు నా మనసు ఏకమై..

నీ నీడ అనురాగ లోకమై

ప్రతి జన్మలోనా.. జతగానే ఉందాములే..ఏ..ఏ..ఏ

ఓ..ఓ..ఓ..హో..

ఆఆ..ఆఆఆ..ఆఆఆఆ..ఆఆ

ChimataMusic.com
Patha Patala Parnasala

నీ మనసు నా మనసు ఏకమై..

చరణం 1:

చలిగాలి తొలిమబ్బు పులకించి కలిసి

మనసైన చిరుజల్లు మన పైన కురిసి

దూరాన గగనాల తీరాలు మెరిసె

మదిలోన శతకోటి ఉదయాలు విరిసె

ఆఆఆ..ఆఆఆఆ.. పరువాల బంగారు కిరణాలలో

ఆఆఆ..ఆఆఆ.. కిరణాల జలతారు కెరటాలలో

నీవే నేనై ఉందాములే

ఆఆ..ఓఓఓ..ఆఆఆ

నీ మనసు నా మనసు ఏకమై..

<u>చరణం 2:</u>

ఆఆఆ..ఆఆ.. ఏ నోములో నిన్ను నా చెంత నిలిపె
ఏ దైవమో నేడు నిను నన్ను కలిపె

నీ పొందులో ప్రేమ నిధులెన్నొ దొరికె
నీతోనె నా పంచ ప్రాణాలు పలికె

ఈఈఈ..ఈఈ.. ఈ జగమంత పగబూని ఎదిరించినా..
ఆఆఆ..ఆఆ.. విధి ఎంత విషమించి వేధించినా

నీవే నేనై ఉందాములే ChimataMusic.com
Patha Patala Parnasala

ఆఆ..ఓఓఓ..ఆఆఆ

నీ మనసు నా మనసు ఏకమై..
నీ నీడ అనురాగ లోకమై

ప్రతి జన్మలోనా.. జతగానే ఉందాములే..ఏ..ఏ..ఏ